JESUS SAVES - JESUS HEALS - JESUS DELIVERS

యేసు రక్షించును! యేసు స్వస్థ పరచును!! యేసు విడుదల నిచ్చును

JESUS SAVES - JESUS HEALS - JESUS DELIVERS




దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడు. ఆయన నీ కొరకై ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యము లేదా ప్రణాళిక కలిగియున్నాడు. అదే సత్యాన్ని యింత వరకు నీతో ఎవరైనా చెప్పారా? అయితే యిప్పుడు నీకో ప్రశ్న. ఈ క్షణంలో నీవు మరణించినట్లయితే.. ఏమి అపనమ్మకం లేకుండా..ఖచ్చితంగా నేను పరలోకం వెళ్తాను అని చెప్పగలవా?.. ఒకవేళ "అవును" అని చెప్పగలిగితే చాలా మంచిది. (ఎందుచేతనంటే యేసు నీ హృదయంలో ఉన్నాడు లేదా అలాంటి విశ్వాసం నీలో ఉన్నం దున) ఒక వేళ "లేదు" లేదా "ఏమో నాకు తెలియదు" అని నీవు అనుకున్నట్లయితే ఈ వాక్యాన్ని పూర్తిగా చదువు.

దేవుని పరిశుద్ధ గ్రంథమైన "బైబిలు" యిలా చెప్తుంది. "అందరును పాపము చేసి దేవుడు అను గ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" "పాపము వలన వచ్చు జీతము మరణము అయితే మన ప్రభువైన యేసునందలి కృపా వరము ద్వారా మనకు నిత్యజీవము అను గ్రహించబడి యున్నది". "ఎవరైతే ప్రభువును తమ నోటితో ఒప్పుకొని ఆయనను అంగీ కరించుదురో వారు రక్షింపబడును" ఎవరైతే అంటే... నీవు, నేను, మనమందరము.

యిప్పుడు నీ కొరకు నేను ప్రార్థన చేస్తాను.

ప్రభువా నీ కుమారుడు/కుమార్తె (.............) అతడు/ఆమెను దీవించు. వారి కుటుంబాలకు ఆరోగ్యమును ఆయుష్షను అనుగ్రహించుము.

JESUS SAVES - JESUS HEALS - JESUS DELIVERS

JESUS SAVES - JESUS HEALS - JESUS DELIVERS

యేసూ..వారి హృదయములో క్రియ జరిగించి నీవే నిజమైన దేవుడవని వారికి తెలియజేయుము. ఒకవేళ వారు (..........)యింత వరకు యేసుక్రీస్తు నిజమైన దేవుడని..ప్రభువని అంగీ కరించకపోతే యిప్పుడే వారు అంగీకరించు నట్లుగా ప్రార్థించుచున్నాను. ఆమేన్.

ఒకవేళ మీరు (..........) ఈ దినమున ప్రభువు యిచ్చు బహుమానము పొందుటకు అంగీ కరించినట్లయితే నేను చెప్పుచున్న ఈ మాటలు నా తరువాత నీ హృదయాంతరంగములో నీ పెదవుల ద్వారా బయటికి చెప్పు.

ప్రియమైన యేసుప్రభువా నా హృదయములోనికి రండి. నా పాపములను క్షమించండి. నన్ను కడిగి శుద్ధునిగా చేయండి. స్వతంత్రునిగా చెయ్యండి. నా నిమిత్తము మరణించినందుకు నీకు వంద నములు. మీరు మృతులలో నుండి లేచి తిరిగి మరలా నా కొరకై రాబోవుచున్నారని నమ్ము చున్నాను. మీ పరిశుద్ధాత్మతో నన్ను నింపండి. నశించుచున్న వారి కొరకు దేవుని విషయములను గూర్చి ధైర్యముతో సువార్తను ప్రకటించుటకు ఆ శక్తిని అనుగ్రహించి. నేను రక్షింపబడిన వాడను, తిరిగి జన్మించినవాడను, క్షమింపబడిన వాడను. యిప్పుడు యేసు నా హృదయంలో ఉన్నందున పరలోకములోనికి చేరగలను. యేసుక్రీస్తు సువార్తను ప్రకటించువానిగా నేను నీకు తెలియజేయునదేమనగా–నీ పాపములన్ని క్షమించబడినవి. ఈ దినము నుండి ప్రతి దినము యేసు వైపుకు నడువుట మరచిపోకు. యేసు యొద్ద నుండి మరలిపోవద్దు. ఎందుచేతననగా ఆయన నిన్ను ప్రేమించుచున్నాడు. నీ కొరకు ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యము కలిగియున్నాడు.

JESUS SAVES - JESUS HEALS - JESUS DELIVERS